RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 08 ఆదివారం సంపుటి : 29 సంచిక : 130



2లో

# ఈనెల 11 న పొదిలి కి రానున్న వైయస్ జగన్

## వెలుగు సిబ్బంది అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

– శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం(జూన్ 7): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కాపురం, తర్లుపాడు మండలాల వెలుగు సిబ్బంది, వి ఓ ఏలు, తెలుగుదేశం నాయకులతో శనివారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లో


## కౌలు రైతు ఆత్మహత్య



### - 25 లక్షల అప్పులతో భాదపడిన రైతు జీవితానికి తెర

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్7):మార్కాపురం వద్ద ఒంగోలు హైవే రోడ్డుకు సమీపంలోని పొలాల్లో కౌలు రైతు రాజారపు పెద్ద ఎలమందయ్య (వయస్సు 55) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. స్థానిక సుందరయ్య కాలనీకి చెందిన ఎలమందయ్య గత పది సంవత్సరాలుగా వ్యవసాయంపై 2లో

# రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయి




– మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదు
– ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,తాడేపల్లి (జూన్ 7):

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, మహిళలు, చిన్నారులకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయిందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆక్షేపించారు. దళితులను ఈ ప్రభుత్వం శత్రువులుగా చూస్తోందన్న ఆయన ఈ ప్రభుత్వంలో టీడీపీ నాయకులు ఏంచేసినా కేసులు నమోదు చేయడం లేదని,మరోవైపు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చాలు, యథేచ్ఛగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పుకోవడానికి ఏమీ లేక మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల నాయకులు ఏడాది కాలంగా ప్రజలను వంచిస్తున్నారన్నారు. అందుకే చంద్రబాబు పాలన మోసాలను నిరసిస్తూ వైయస్సార్సీపీ నిర్వహించిన వెన్నుపోటుదినం కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. అంతకు ముందే అధికారమదంతో కడపలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని ప్రజలు తిరస్కరించారు. వేలాది బస్సులేసి తరలించినా జనం లేక సభ ఖాళీకుర్చీలతో బోసిపోయి కనిపించిందనీ, ప్రభుత్వ వ్యతిరేకతను చాటడానికి నిర్వహించిన 'వెన్నుపోటు దినం'కు వచ్చిన స్పందన కూడా మహానాడుకు రాలేదన్నారు. ఇప్పటికైనా సిగ్గుపడి కూటమి నాయకులు కళ్లు తెరవాలనీ,అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయని టీడీపీ కూటమి, చెప్పుకోవడానికి ఏమీ లేక, వేదిక ఏదైనా, సందర్భం ఏదైనా సరే.. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం,మాజీ సీఎం వైయస్ జగన్‌పై నిందలు వేయడం..ఎక్కడ ఏం జరిగినా దాన్ని గత ప్రభుత్వానికి ఆపాదించడమే పనిగా ఈ ప్రభుత్వం పని చేస్తోంది. మరోవైపు ఆనం వెంకటరమణా రెడ్డి వంటి వారితో తిట్టించడం టీడీపీకి అలవాటుగా మారింది.సీఎం చంద్రబాబు కనీస రాజకీయ విలువలు పాటించడం లేదనీ అన్నారు.

### దళిత వ్యతిరేక ప్రభుత్వం

కూటమి పాలనలో దళితులపై వేధింపులు ఎక్కువైపోయాయనీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి దళితులను దారుణంగా వేధిస్తున్నారన్నారు.దళిత యువకులను రోడ్డు మీదకి తీసుకొచ్చి కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు? వారు నిజంగా తప్పు చేసి ఉంటే దాన్ని నిర్ధారించి శిక్షలు వేయాల్సింది కోర్టులు.. పోలీసులే శిక్షలు వేసేట్టయితే న్యాయస్థానాలు ఉన్నదెందుకు? దళితులంటే అంత లెక్కలేనితనమా? ఇంజనీరింగ్ చదివే విద్యార్థులను ఇలా వేధించడం తగునా? 24 కేసులున్న చంద్రబాబుని కూడా ఇలాగే రోడ్డు మీదకి తీసుకొచ్చి కొడతారా అని మా నాయకులు వైయస్ జగన్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పుకోలేక ఆనంతో తిట్టించారన్నారు.

### సి యం చంద్రబాబు రాజకీయ అనుభవం ఇదేనా

మా నాయకులు వైయస్ జగన్ గురించి అవాకులు చెవాకులు పేలుతున్న వారు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. లేదంటే వారికి కూడా అదే విధంగా బదులిచ్చేందుకు వైయస్సార్సీపీ వెనుకాడే ప్రసక్తే ఉండదనీ హెచ్చరించారు.

### గంజాయి రవాణాలో టీడీపీ నాయకులు

2లో

## ఈనెల 11 న పొదిలి కి రానున్న వైయస్ జగన్

మొదటి పేజి తరువాయి ....

అగ్ని న్యూస్,పొదిలి (జూన్ 7): వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 11 న పొదిలి పర్యటన ఖరారు అయినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి చెప్పారు. శనివారం పొదిలి కి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, పార్టీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ,అన్న కృష్ణ చైతన్య లు హెలిపాడ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు సిబ్బంది అత్యంత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి ....

వెలుగు సిబ్బంది వీఐవోలు తెలుగుదేశం నాయకులు సమైక్యంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం వివోఏ లు కూటమి ప్రభుత్వం కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేత కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.

## కౌలు రైతు ఆత్మహత్య

మొదటి పేజి తరువాయి ....

ఆధారపడి జీవనం సాగిస్తూ వస్తున్నాడు. ఈ సీజన్‌లో 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేశాడు. పంట సాగు కోసం పెట్టుబడుల పరంగా సుమారు రూ. 25 లక్షల వరకు అప్పులు చేశారు. అయితే ఈ సంవత్సరం మిరప పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, మార్కెట్లో ధరలు పడిపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాడు.

## గ్రామోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే సాయి కల్పనా రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్7): రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం గ్రామంలో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పిడతల సాయి కల్పనా రెడ్డి హాజరవుతున్నారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ గ్రామోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయి

మొదటి పేజి తరువాయి ....

రాష్ట్రంలో గంజాయి రవాణా చేస్తున్నది తెలుగుదేశం వారేనని నాడు మంత్రిగా ఉన్న టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు స్వయంగా చెప్పారు. ఇప్పుడు కూడా గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుంది. అంటే ఆ వైఫల్యం ప్రభుత్వానిది కాదా? ఒక దళిత మహిళ అయి ఉండి కూడా హోం మంత్రి వంగలపూడి అనిత దళిత విద్యార్థుల గురించి చాలా నీచంగా మాట్లాడారు.రాష్ట్ర భవిష్యత్తు అయిన విద్యార్థులను పోలీసులు నడి రోడ్డు మీద కొట్టి హింసించడాన్ని ఆమె సమర్థించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న చాలా మంది నాయకుల మీద కేసులున్నాయి. వారిని కూడా ఇలాగే రోడ్డుమీదకి లాక్కొచ్చి కొట్టే దమ్ముందా?.

### మహిళలపై అఘాయిత్యాలకు శిక్షలేవి?

మహిళలు, చిన్నారుల మీద అఘాయిత్యాలు జరుగుతుంటే నిందితులకు శిక్షలు పడలేదు. ముచ్చుమర్రిలో చిన్నారిని అత్యాచారం చేసి చంపేస్తే ఇంతవరకు శవాన్ని కనుగొనలేకపోయారు. పరిటాల సునీత ఎమ్మెల్యేగా ఉన్న రాప్తాడు లోని రామగిరి మండలం ఏడుగుర్రాలపాడులో ఒక దళిత బాలిక మీద ఆరు నెలలుగా 14 మంది యువకులు అత్యాచారాలు చేశారు. నిందితులంతా టీడీపీకి చెందిన వారే. కానీ ఇవేవీ హోం మంత్రి కళ్లకు కనిపించడం లేదు. పోలీస్ వ్యవస్థను ప్రైవేటు సైన్యంగా మార్చి వైయస్సార్సీపీ నాయకులను వేధించడానికి ఉపయోగిస్తున్నారు.ఏడాది పాలనలో 700 మందికి పైగా వైయస్సార్సీపీ నాయకుల మీద హత్యాయత్నాలు, దాడులు జరిగాయి.300 మందికి పైగా హత్య చేశారు వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలో రమేష్ నాయుడు అనే మాజీ ఎంపీటీసీని దారుణంగా చంపేశారు. విచక్షణా రహితంగా కత్తులతో నరికి, బండరాయితో మోది చంపినా ప్రభుత్వానికి కనిపించడం లేదు.వైయస్సార్సీపీకి అండగా ఉంటే చాలు వారి మీద రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తారు. కానీ విచ్చలవిడిగా పబ్లిక్‌గా నేరాలు చేస్తున్న టీడీపీ నాయకుల మీద కనీస మాత్రం కేసులు నమోదు కావడం లేదు. మాజీ మంత్రి అని గౌరవం లేకుండా పోలీసులు పల్లు నూరుతూ పైకి దూకుతున్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో తాగి డ్రైవింగ్ చేస్తున్నాడని ఎమ్మెల్యే సతీమణి కారు డ్రైవర్‌కి పెనాల్టీ వేస్తే కానిస్టేబుల్‌ని ఇంటికి పిలిపించి దారుణంగా కొట్టారు. అధికారాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారనే దానికి ఈ ఘటన ఇది పరాకాష్ట. వైయస్సార్సీపీ కండువా వేసుకుని టీడీపీకి అనుకూలంగా వీడియోలు చేస్తున్న సీమరాజాకి కూడా పోలీసుల అండదండలున్నాయి. సామాన్యుల మీద, అధికారుల మీద దాడులు చేసినా కేసు నమోదు చేయలేదనీ అన్నారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు:

విద్యుత్ ఛార్జీలు ఎందుకు పెంచారని అడిగినా, చేసిన అప్పులు ఏమయ్యాయి? మాకు సంక్షేమ పథకాలు ఎప్పుడిస్తారు ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చాలు. దానికీ కేసులు పెడుతున్నారు. ఏడాది పాలనతోనే తీవ్రమైన అవినీతిలో కూరుకుపోయిన కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేని దుస్థితికి చేరుకుంది. గత వైయస్సార్సీపీ పాలనలో దళారులతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తే, ఇప్పుడు సంక్షేమం అన్న పదమే రాష్ట్రంలో వినిపించడం లేదని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గుర్తు చేశారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ముస్లిం లతో మమేకమై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 7): బక్రీద్ పర్వదినం సందర్భంగా మార్కాపురం లోని ఈద్గాల వద్ద ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులకు తన స్టైల్లో బాబాయ్ లు, మామలు, అన్నలు, తమ్ముళ్లకు ఎమ్మెల్యే... శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా ప్రాంతంలో ఉన్న స్మశాన వాటిక లో ఉన్న అభివృద్ధి పనులు చేయాలని కమిటి సభ్యులు కోరడంతో వెంటనే పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కందుల హామీ ఇచ్చారు. ఈ ప్రాంతం లో ప్రతి ముస్లిం సోదరుడు ఒక్కొక మొక్క ను నాటాలని ఆ మొక్కలను తాను అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన ప్రకారం వచ్చే బక్రీద్ పండుగ లోపు మార్కాపురం జిల్లా ఏర్పడుతుందని ఎమ్మెల్యే కందుల అన్నారు. అల్లా దయ వల్ల ఇంకో పది సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు.



## ఆపద వేల రక్తదానం చేసిన ముస్లిం యూత్ సొసైటీ

అగ్ని న్యూస్,పుల్లల చెరువు (జూన్ 7): మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన జి.శేషయ్య అనే 75 సంవత్సరాల వయసు గల వ్యక్తి అనారోగ్యం కారణంగా కాలు ఇన్ఫెక్షన్ కావడం వలన పట్టణంలోని రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అయింది. కుటుంబ సభ్యులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ ను సంప్రదించడం జరిగింది.ఇస్మాయిల్ వెంటనే స్పందించి ప్రభుత్వ టీచర్ గా ఉద్యోగం చేస్తున్న డి వెంకటేశ్వర నాయక్ చేత రక్తదానం చేయించి ప్రాణదానం చేయించారు.ఆపద వేల వెంటనే తన వంతు సమాజసేవగా భావించి వెంటనే వచ్చి రక్తదానం చేసిన డి వెంకటేశ్వర నాయక్ ను డాక్టర్ మన్నే రవీంద్ర, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ లు శాలువాతో సన్మానించి మెమొంటో, సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తూమాటి కోటి, పల్లె సుబ్బారావు, షేక్ బాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్7): మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ను బలి ఇవ్వడాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు ఈ పండుగను జరుపు కొంటారు. ఈ పండుగకు ప్రామాణికం ఖురాన్.ముస్లిం లకు మూడవ ముఖ్యమైన పండగ ఈ పండుగ సందర్భంగా తర్లుపాడు, తుమ్మలచెరువు తోపాటు గ్రామాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. అనంతరం కబరస్థాన్ లో మరణించిన పెద్దలకు పుష్పాంజలి ఘటించారు.



## ప్రతిభ అవార్డుకు ఎంపికైన వేశపోగు జోషిత

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జూన్ 7): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2025 )పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పెద్దారవీడు గ్రామానికి చెందిన వేశపోగు పురుషోత్తం (ఇంజనీరింగ్ అసిస్టెంట్ ) ప్రధమ కుమార్తె జోషిత 559 మార్కులు రావడంతో ప్రతిభ అవార్డుతో పాటు 20 వేల రూపాయలు ప్రైజ్ మనీకి ఎన్నికైనట్లు మండల విద్యా శాఖ అధికారి పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రతిభా అవార్డు కు ఎంపికైన కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి




అగ్ని న్యూస్, గిద్దలూరు (జూన్ 7): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిభా అవార్డులకు కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ముత్తుముల జ్యోష్ణవి పదవ తరగతి నందు 562 మార్కులు సాధించి ఎంపికైంది. ప్రధానోపాధ్యాయులు కె.శివ నాగేశ్వరరావు మరియు ఇంచార్జీ హెచ్ ఎం యన్.అశ్వనీ కుమార్, ఉపాధ్యాయులు శనివారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కలెక్టర్ తమీం అన్సారియా చేతుల మీదుగా ముత్తుముల జ్యోష్ణ వి సోమవారం ఒంగోలులో అవార్డు స్వీకరించడం జరుగుతుందని, వారు ప్రకటనలో తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఆత్మహత్య చేసుకున్న రైతు ఎలమందయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు కృష్ణారావు




అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 7): పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు పెద్ద ఎలమందయ్య కుటుంబాన్ని శనివారం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి పి వి కృష్ణారావు పరామర్శించారు. మార్కాపురం జిల్లా వైద్యశాలలో కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ అధికారులతో వైద్యాధికారులతో మాట్లాడి త్వరితగతిన పోస్టుమార్టం పూర్తి చేయాలని కోరడం జరిగింది. మీర్జా పేట గ్రామం వాస్తవ్యులు ఎలమందయ్య గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయంలో లాభాలు లేక అప్పులు పెరిగి చివరికి ఆత్మహత్య చేసుకునే స్థితికి రైతు వెళ్లడం బాధాకరం అని పివి కృష్ణారావు తెలిపారు.

# బక్రీద్ నమాజ్ లో పాల్గొన్న యువత



అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 7): గిద్దలూరు లో ఈదు - ఉల్ -అదా బక్రీద్ పండుగ వేడుకలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గాలలో ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొని పండుగ ప్రత్యేక నమాజ్ చేశారు. బలిదానానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ గురించి మత గురువు మౌలానా ఉస్మాన్ తెలియపరిచారు.

# సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా




అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 7): పట్టణంలోని శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయంలో 22 మందికి శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న కూడా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని దానికి నిదర్శనం ఒక్కో నియోజకవర్గము నుండి వందల సీఎం రిలీఫ్ ఫండ్ అప్లికేషన్ లు వస్తున్న కూడా నిరాశపరచకుండా ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి నుండి రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన వారిలో గోగుదేశి బాలవర్ధి రాజు 95,300 రూపాయలు, కళ్ళం శ్రీనివాసరెడ్డికి 51,309, గంగనబోయిన ఉమామహేష్ కు 65,509,పొడతరపు పోలయ్య కు 62,266,కశెట్టి శ్రీదేవి కి 57,992, షేక్ సంసుద్దీన్ కు 38,727, విడుదల ఎబినేజర్ శామ్యూల్ కు 65,950, మొగల్ అమానుల్ల బేగ్ కు 30,000, డి వి సుబ్బారెడ్డి కి 25,000, కడెం వెంకటలక్ష్మికి 35,688,అన్నపురెడ్డి తిరుపతి రెడ్డి కి 35,000,రాచపూడి నాసరయ్యకు 40,000,గాదంశెట్టి సుబ్బులు కు 63,427, ఏలిశెట్టి వెంకట నీల ఆత్మ యోగానంద్ (చైల్డ్) కేరాఫ్ ఏలిశెట్టి రాములమ్మ కు 36,084 ముంగమూరి వీరనారాయణ కు 25,084,గొలమారి చెన్నారెడ్డి కి 65,000,దోసపాటి నరసింహారావు కు 73,306,కుమ్మరిపల్లి లక్ష్మి కుమారికి 25,541,కుమ్మరి పల్లి అల్లూరయ్య కు 36,843, మొలకల పద్మ కు 63,708, దేవరపల్లి సురేష్ కు 2,00,000,కొండ బాల నరసయ్య కు 33,147 రూ.ల చెక్కులను అందజేశారు. మొత్తంగా సుమారు 12 లక్షల పైగా సీఎం సహాయ నిధి నుంచి 22 మందికి చెక్కులు పంపిణీ చేశారు.

# సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్7):రాచర్ల మండలంలో ఏకంగా ముగ్గురు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కు ఎంపికయ్యారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మండలంలోని నెంబర్ వన్ స్థానంలోకి దూసుకుని వెళ్లి షైనింగ్ స్టార్స్ అవార్డులో కూడా తిరుగులేదని సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు నిరూపించారు.షైనింగ్ స్టార్ అవార్డు లభించిన వారికి 20 వేల నగదు తో పాటు మెడల్ ప్రశంస పత్రం జిల్లా కలెక్టర్, ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :




08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS

... Enter to Learn - Leave to Serve ...

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, **ఒంగోలు.** www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




## PRIVATE COLLEGE

| ఇంటర్మీడియట్ కోర్సులు | | డిగ్రీ కోర్సులు | | పి.జి. కోర్సులు |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |

**ANU Distance Education**

**HOSTEL Facility Available**

**BUS Facility Available**

### ఎగ్జిక్యూటివ్ కమిటి

అధ్యక్షులు : శ్రీ మందవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొందూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

### జనరల్ బాడీ మెంబర్లు

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయు కుమార్
శ్రీ పాలోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్
(కళాశాల ఆడిటర్)

| President : | Secretary & Correspondent : | Treasurer : |
|---|---|---|
| Sri Mandava Nageswara Rao | Sri Pallapu Chenchu Ramaiah | Sri Condoor Rajesh |
| **Vice President :** | **Joint Secretary :** | **Principal :** |
| Dr. L. Suneel Kumar Reddy | Dr. Abbaraju Amrutha Valli Devi | Sri K. Venkateswara Reddy |

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)